# శ్రీరామ నీ నామ మెంతో రుచిరా !

**- ఆ'ఒక్క సంకీర్తనే చాలు ఒద్దికై మము రక్షించగ**

**- తక్కిన విభండగారాన దాచి ఉండనీ**

**- నెక్కసమగు నీ నామము**

**- వెల సులభము ఫలమధికము**

**- దిక్కైక నన్నెలితివిక అవి తీరని నాథనమయ్య'**



అని సంకీర్తనతో భగవన్నామాన్ని స్తుతించాడు అన్నమయ్య. అలాంటి భగవన్నామంలో 'రామ' నామానికి ఉన్న శక్తి ఎంతో మహత్తరమైనది. 'రామ' అనే శబ్దానికే ఎంతో మహత్యముంది.'ఓం నమో నారాయణాయ' అనే అష్టాక్షరీ మంత్రంలోని ఐదవ అక్షరం 'రా'ని, 'నమఃశివాయ' అనే పంచాక్షరీ మంత్రంలోని రెండవ అక్షరమైన 'మ' కలిపితే 'రామ' శబ్దం ఉద్భవిస్తుంది. పవిత్రమైన రామ నామం వలన భక్తులు సంసార సాగరాన్ని అవలీలగా దాటగలుగుతారు. వారి సకల పాపాలన్నీ కూడా నశిస్తాయి. సుఖ సంపదలు కలుగుతాయి. మోక్షం లభిస్తుంది. అయితే చేసే నామం కూడా చిత్తశుద్ధితో చేయగలిగినప్పుడే ఫలితం అమోఘంగా ఉంటుంది. ఒక సారి పార్వతీ దేవి శివునితో 'స్వామీ, అన్ని నామాల్లో కంటే ఏ నామం గొప్పది? ఏ నామ జపం వలన పుణ్యఫలాలు సిద్ధిస్తాయి? నాకు తెలుసుకోవాలని ఉంది' అని అడిగిందట. అప్పుడు శివుడు 'కేవలం

రామ నామం వలన మాత్రమే సర్వ సౌఖ్యాలు, మోక్షం సిద్ధిస్తాయి' అని చెబుతూ- రామ నామ మహాత్యాన్ని ఇలా వివరించాడు-

**'శ్రీ రామ రామ రామేతి రమే రామే మనో రమే సహస్ర నామ తత్తుల్యం రామ నామ వరాననే'. 'దేవీ, ఒక్క రామ నామం వేయి విష్ణు నామాలతో సరి సమానం.** అందుకే ఎల్లప్పుడూ రామ.. రామ అంటూ రామ నామాన్నే ప్రార్ధిస్తూ ఉండాలి' అని వివరించాడు. అయితే మనం శ్రీ రామ సంకీర్తనలో 'శుద్ధ బ్రహ్మ పరాత్పర రామా' అని పాడుతూ ఉంటాం. అంటే శ్రీరాముడు, పరబ్రహ్మ పేరు కాదని, పరబ్రహ్మే శ్రీరాముడిగా అవతరించిందని తెలుస్తోంది. 'తీవ్ర వైరాగ్యంతో రామ నామ జపం చేస్తే తప్పక సంచిత, ఆగమ కర్మలు నాశనమవుతాయి' అంటారు స్వామి సుకృతానంద స్వామి.

**'ఓం శ్రీరామ జయ రామ జయ జయ రామ' అనే మహా మంత్రాన్ని జపించమని నారదుడు హనుమంతునితో చెప్పినట్టు పురాణ కథల్లో ఉంది.** అప్పటినుంచి క్రమం తప్పకుండా హనుమంతునికి ఎలాంటి శక్తి నుంచి ఆపదలు వచ్చినా ఆ మహా మంత్రాన్నే జపిస్తూ ఉండేవాడు. ఆ మహా మంత్రాన్ని జపించిన వారికి ఆపదలు తొలగిపోవడమే కాదు, శ్రీరాముని అనుగ్రహం కూడా లభిస్తుంది.

శ్రీ బుధ కౌశిక ముని రచించిన 'శ్రీ రామ రక్షా స్తోత్రం'లో రామనామము గొప్పదనం గురించి ఇలా వర్ణించి ఉంది-
'రామేతి రామ భద్రేతి రామ చంద్రేతి వాస్మరణ్ నరో నలిప్యతే పాప ర్భుక్తిం ముక్తిం విదతి!' - రామ, రామ భద్ర, రామ చంద్ర అనే నామాన్ని స్మరించడం వలన మానవుడు పాప విముక్తుడవడమే కాకుండా సకల సంపదలను, మోక్షాన్ని కూడా పొందుతాడు. అంతే కాదు, యమ దూతలను కూడా ఆ నామం భయభ్రాంతులను చేస్తుందట'! అందుకేనేమో, రాముని కంటె 'రామ నామము' గొప్పదని అంటారు. అందుకే కంచర్ల గోపన్న (భక్త రామదాసు) కూడా 'శ్రీ రామ నీ నామ మెంతో రుచి రా' అంటూ రామ నామం గొప్పదనాన్ని వర్ణించాడు.ఏ కార్యమైనా మనకు అనుకూలంగా జరగాలంటే ఆ భగవన్నామ

స్మరణను మించినది ఏదీ లేదు. ఆ రామ నామాన్ని జీవితపు చివరి క్షణంలో కాదు గుర్తు పెట్టుకోవలసినది, క్షణికమైన ఈ జీవితంలో సదా స్మరించాలి. అలా స్మరిస్తూ, ఆ రాముని సాన్నిధ్యం పొందడానికి, మోక్షం పొందడానికి తపిద్దాం. మన జీవితాన్ని తరింప చేసుకుందాం!

## రామ నవమి / SRI RAMA NAVAMI

శ్రీ రాముని జననమైన నవమి తిధి నాడే ఆయన వివాహము సీతా మహాదేవి తో అయినదట. అట్లే రాజ్య పట్టాభిషేకము కూడ నవమి నాడేనట. అందుకనే శ్రీరామ నవమి అని చైత్ర శుద్ధ నవమి నాడే మనము పండుగ జరుపుకుంటాము.

## శ్రీ రామ నవమి పూజ విదానం / SRI NAAMA NAVAMI POOJA

చైత్రమాసం, పునర్వసు నక్షత్రం, నవమి రోజున శ్రీ రామచంద్రుడు జన్మించెను. నవమి నాడే సీతామహాదేవితో వివాహము, నవమి నాడే రాజ్య పట్టాభిషేకము జరిగెనని రామాయణ కావ్యము తెలుపుచున్నది. శ్రీ రామ చంద్రునికి నవమికి వున్న యీ సంబంధం వల్ల శ్రీరామనవమి పండుగను భారతీయులందరూ ప్రతి సంవత్సరం చైత్ర మాసంలో నవమి నాడు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారుశ్రీరామ నవమి వేసవి కాలంలో వచ్చే పండుగ. చైత్ర శుద్ధ నవమి నాడు, అనగా చైత్ర మాసంలోని శుద్ధ నవమి పునర్వసు నక్షత్రం కూడిన రోజున శ్రీరామ నవమి జరుపుకుంటారు. కొందరు చైత్ర శుద్ధ పాడ్యమి నుండి నవమి వరకు రామనవరాత్రోత్సవము జరుపుదురు. ఈ తొమ్మిది దినములందు రామాయణ పారాయణము, రాత్రులందు రామకథా కాలక్షేపము జరుపుదురు.

శ్రీ రామనవమి నుండి రామకోటి వ్రాయుట నారంభించి, మరుసటి శ్రీ రామనవమికి ఆ వ్రతము ముగించు ఆచారము కూడ కలదు. శ్రీ రామ నామము లక్ష, కోటి వ్రాసిన ఒక్కొక్క అక్షరమే మహా పాతకములను

నశింపజేయునని శంకరుడు పార్వతికి చెప్పునట్లు భవిష్య ఉత్తర పురాణమున ఉమామహేశ్వర సంవాదమున వివరింపబడినది.

శ్రీరామ నవమి రోజున కుటుంబ సభ్యులందరూ పెందల కడనే (ప్రొద్దుపొద్దునే) నిద్ర లేచి, తలంటు స్నానము చేయాలి. శుభ్రమైన లేదా కొత్త వస్త్రములను ధరించాలి. సీతా,లక్ష్మణ, భరత, శతృఘ్న, ఆంజనేయ సమేత శ్రీరామ చంద్ర మూర్తి పటమును గాని, సీతారాముల విగ్రహములను గాని పూజా మందిరంలో ఉంచి శ్రీ రామ అష్టోత్తర పూజ చేయాలి. నీటిలో బెల్లం, మిరియాలు, యాలకులు కలిపి పానకం తయారు చేసి, వడపప్పు(నానపెట్టిన పెసర పప్పు), పానకం నైవేద్యం పెట్టి ఆ తర్వాత ప్రసాదంగా స్వీకరించాలి. సాయంత్రం కుటుంబ సభ్యులతో కలసి వూరిలోని రామాలయమునకు, పందిళ్లకు వెళ్లి సీతారాములను చూసి, వారిని ధ్యానించుకొని, ప్రసాదం స్వీకరించాలి. వీలైన వారు రామాలయంలో గాని, శ్రీరామ నవమి పందిళ్ల లోగాని సీతారాముల కళ్యాణం జరిపించవచ్చు. లేదా ఆ సమయానికి వెళ్లి సీతారాముల కళ్యాణం చూసి రావాలి.

**"శ్రీ సీతారాముల గుడి లేని గ్రామముండదు... శ్రీ రామ అని మొట్ట మొదట వ్రాయక, యే వ్రాతయూ వ్రాయబడదు"** అను నానుడి వచ్చినది. ఆ విధంగా శ్రీ రామ నవమి మానవాళికి పర్వదినమైనది.

చైత్రమాసం, పునర్వసు నక్షత్రం, నవమి రోజున శ్రీ రామచంద్రుడు జన్మించెను. నవమి నాడే సీతామహాదేవితో వివాహము, నవమి నాడే రాజ్య పట్టాభిషేకము జరిగెనని రామాయణ కావ్యము తెలుపుచున్నది. శ్రీ రామ చంద్రునికి నవమికి వున్న యీ సంబంధం వల్ల శ్రీరామనవమి పండుగను భారతీయులందరూ ప్రతి సంవత్సరం చైత్ర మాసంలో నవమి నాడు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారుశ్రీరామ నవమి వేసవి కాలంలో వచ్చే పండుగ. చైత్ర శుద్ధ నవమి నాడు, అనగా చైత్ర మాసంలోని శుద్ధ నవమి పునర్వసు నక్షత్రం కూడిన రోజున శ్రీరామ నవమి జరుపుకుంటారు.

శ్రీరామ నవమి రోజున కుటుంబ సభ్యులందరూ పెందల కడనే (ప్రొద్దుపొద్దునే) నిద్ర లేచి, తలంటు స్నానము చేయాలి. శుభ్రమైన లేదా కొత్త వస్త్రములను ధరించాలి. సీతా,లక్ష్మణ, భరత, శతృఘ్న, ఆంజనేయ సమేత శ్రీరామ చంద్ర మూర్తి పటమును గాని, సీతారాముల విగ్రహములను గాని పూజా మందిరంలో ఉంచి శ్రీ రామ అష్టోత్తర పూజ చేయాలి. నీటిలో బెల్లం, మిరియాలు, యాలకులు కలిపి పానకం తయారు చేసి, వడపప్పు(నానపెట్టిన పెసర పప్పు), పానకం నైవేద్యం పెట్టి ఆ తర్వాత ప్రసాదంగా స్వీకరించాలి. సాయంత్రం కుటుంబ సభ్యులతో కలసి వూరిలోని రామాలయమునకు, పందిళ్లకు వెళ్లి సీతారాములను చూసి, వారిని ధ్యానించుకొని, ప్రసాదం స్వీకరించాలి. వీలైన వారు రామాలయంలో గాని, శ్రీరామ నవమి పందిళ్ల లోగాని సీతారాముల కళ్యాణం జరిపించవచ్చు. లేదా ఆ సమయానికి వెళ్లి సీతారాముల కళ్యాణం చూసి రావాలి.




## భద్రాచలం / BADRACHALAM

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని, ఖమ్మం జిల్లా లో, గోదావరి నది దక్షిణ తీరమున భద్రాచలం పట్టణం ఉంది జిల్లాకేంద్రమైన ఖమ్మం పట్టణానికి .105 కిల .మీ. భద్రాచలం పట్టణం పేరును ప్రభుత్వం .దూరంలో ఉన్నది ఈ పట్టణం2002 లో

'శ్రీరామ దివ్యక్షేత్రం' పట్టణం గా మార్చింది. గోల్కొండ నవాబు అబుల్ హసన్ తానీషా పాలనా కాలంలో భద్రాచల ప్రాంతానికి తహసీల్దారుగా కంచెర్ల గోపన్న ఉండేవాడు. ఇక్కడికి సమీపంలోని నేలకొండపల్లి గ్రామానికి చెందిన గోపన్న శ్రీరామ భక్తుడు. తాను ప్రజల నుండి వసూలు చేసిన పన్ను సొమ్మును ప్రభుత్వానికి జమ చెయ్యకుండా, ఈ రామాలయాన్ని నిర్మించాడు. దేవునికి రకరకాల నగలు - చింతాకుపతకం, పచ్చలపతకం మొదలైనవి - చేయించాడు.

ఆ సొమ్ము విషయమై తానీషా గోపన్నను గోల్కొండ కోటలో బంధించగా, ఆ చెరసాల నుండి తనను విముక్తి చెయ్యమని రాముణ్ణి ప్రార్థించాడు, గోపన్న. ఆ సందర్భంలో రామునిపై పాటలు రచించి తానే పాడాడు. ఇవే రామదాసు కీర్తనలుగా ప్రసిద్ధి చెందాయి. గోపన్న కీర్తనలకు కరిగిపోయిన రాముడు, దేవాలయ నిర్మాణానికి ఉపయోగించిన ప్రభుత్వ సొమ్మును తానీషాకు చెల్లించి, గోపన్నకు చెరసాల నుండి విముక్తి ప్రసాదించాడని చరిత్ర. ఆ విధంగా కంచెర్ల గోపన్నకు రామదాసు అనేపేరు వచ్చింది.

దేవాలయం భద్రగిరి అనే కొండపై ఉంటుంది. సీతా, లక్ష్మణ, హనుమంత సమేతంగా శ్రీరామచంద్రుడు ఇక్కడ కొలువుతీరి ఉన్నాడు. సీతమ్మ రాముని తొడపై కూర్చొని ఉన్నట్లు ఇక్కడి విగ్రహాలు చెక్కబడి ఉన్నాయి. మరే దేవస్థానంలోనూ లేని ప్రత్యేకత ఇది.

భద్రాచలంలోని శ్రీరాముడిని వైకుంఠ రాముడు అని అంటారు. ఎందుకంటే ఇక్కడి రాముడు వైకుంఠమునకు వెళ్ళిన తరువాత మరల భూమి మీదకి వచ్చి, తన భక్తుడైన భద్రుడి కోరిక తీర్చి భద్ర పర్వతంపై నిలిచినాడు.

## శ్రీ రామ నవమి కళ్యాణోత్సవము / SRI RAMA NAVAMI FESTIVAL AT BADRACHALAM

ప్రతి సంవత్సరం శ్రీరామనవమికి వైభవంగా జరిగే సీతారామ కళ్యాణ ఉత్సవానికి అశేషప్రజానీకం వస్తారు. రాష్ట్రప్రభుత్వం ఈ కళ్యాణోత్సవానికి ముత్యపు తలంబ్రాలు, పట్టువస్త్రాలు పంపించడం సాంప్రదాయం. జాతీయ ప్రాముఖ్యతను సంతరించుకున్నది. కళ్యాణోత్సవమును తిలకించటానికి లక్షల మంది యాత్రికులు వస్తారు. ఉత్సవంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మెదలయిన ప్రముఖులు, ప్రభుత్వ అధినేతలు, అధికారులు గూడ పాల్గొంటారు. ఇక్కడ జరిగే కళ్యాణోత్సవ కార్యక్రమాలు ఆలిండియా రేడియో, టి.వి.ల్లో ప్రసారం చేయబడతాయి.

ప్రతి 60 సంవత్సరాలకు ఒకసారి, ఇక్కడ శ్రీరామ పట్టాభిషేకం జరుగుతుంది. రామదాసు చేయించిన వివిధరకాల నగలు దేవస్థానపు ప్రదర్శనశాలలో ప్రదర్శనకు ఉంచారు.

## స్వామి వారి నిత్యోత్సవాలు

ప్రభాతసేవ, దంత ధావనోత్సవం, బాల భోగాది ఆరాధనలు, పవళింపు సేవ వరకు చూడవచ్చును. పునర్వసు నక్షత్రము గల రోజులు, ఏకాదశి, పూర్ణిమ తిధుల యందు, సంక్రమణముల యందు స్వామి వారికి అభిషేక, సహస్ర నామార్చన, గ్రామోత్సవాదులు చేయబడును.

## ఇతర పర్యాటక స్థలాలు

**పర్ణశాల:** వనవాస సమయంలో శ్రీరాముడు ఇక్కడ ఉన్నాడని, ఇక్కడినుండే సీతను రావణుడు అపహరించాడని స్థానిక కథనం.

**పాపి కొండలు:** సుందరమైన గోదావరి నది, కొండలు, ఆహ్లాదకరమైన వాతావరణము.

### రామదాసు కీర్తన

రామాయ రామభద్రాయ రామచంద్రయ వేధసే

రఘునాధాయ నాధాయ సీతాయాః పతయే నమః

ఏ తీరుగ నను దయ చూచెదవో, ఇన వంశోత్తమ రామా..

నా తరమా భవ సాగరమీదను, నళిన దళేక్షణ రామా

శ్రీ రఘు నందన సీతా రమణా, శ్రితజన పోషక రామా..

కారుణ్యాలయ భక్త వరద నిను, కన్నది కానుపు రామా

క్రూరకర్మములు నేరక చేసితి, నేరములెంచకు రామా..

దారిద్ర్యము పరిహారము సేయవే, దైవ శిఖామణి రామా

వాసవ నుత రామదాస పోషక వందన మయోధ్య రామా..

భాసుర వర సద్గుణములు కల్గిన భద్రాద్రీశ్వర రామా

**సేకరణ చేసినవారు: శ్రీమతి నా. కృష్ణకుమారి భాస్కర రావు**

**SRIMATHI KRISHNA KUMARIE DR BASKERARAO SHASTRI**
**KUALA LUMPUR, MALAYSIA**